# సూర్య

17వ

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,9 ఫిబ్రవరి 2024






## రోగులకు మంచి వైద్యసేవలు అందించాలి

### - ఆసుపత్రి సందర్శించిన జిల్లా కలెక్టర్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు మందులు అందజేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్యులను ఆదేశించారు. రంపచోడవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య గురువారం సందర్శించడం జరిగింది. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ఏ వైద్య సేవలు అందిస్తున్నారు, ప్రతీరోజు ఎంతమంది రోగులు వస్తున్నారు, అదేవిధంగా ప్రస్తుతం ఆసుపత్రిలో ఎంతమంది రోగులు ఉన్నది వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రికి కావలసిన మందులు ఎప్పటికప్పుడు రిక్వైర్మెంట్ సమర్పించి మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎవరికైనా జ్వరాలు ఉంటే వెంటనే రక్త పరీక్షలు నిర్వహించి, వ్యాధులకు మందులు అందజేయాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆస్పత్రికి సంబంధించిన రికార్డులు పరిశీలించి, ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన తల్లీ బిడ్డల ఆసుపత్రిలో రూములు పరిశీలించడం జరిగింది. ఆస్పత్రిలో ఏ పరికరాలు ఉన్నవి ఆయన ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి, ఏడిఎం అండ్ హెచ్ఓ జి. ప్రకాశం, ఎంపీడీవో హరికృష్ణ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నరసన్న కల్యాణ మహోత్సవాలు

### - భారీగా కళ్యాణ ఏర్పాట్లు


### - నిత్యపూజల్లో వందలాది భక్తులు

**కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జిల్లాలోనే కాదు, ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆ దేవునికి ప్రసాదాల దేవునిగా పేరుంది. అంతేకాదు కోరిన వెంటనే వరాలిచ్చే కల్పతరువుగాను గుర్తింపు ఉంది. స్వామివారికి ప్రతిరోజు ఉదయం రెండు రకాల ప్రసాదాలు, సాయంత్రం సెనగలు, దోసలు నైవేద్యం పెట్టి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ఇలాంటి ఆచారం దేశంలో మరెక్కడా లేదు. ఆ ఆలయమే కాకినాడ జిల్లా పెదపూడి మండలం పుట్టకొండలో వేంచేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం. స్వామివారు కొండపై పుట్టలో వెలిసారు. వాల్మీకం అంటే పుట్ట. అద్రి అంటే కొండ. కొండపై పుట్టలో వెలిశారు కాబట్టి గ్రామానికి పుట్టకొండ అనే పేరు వచ్చింది.

అదేవిధంగా ఆధ్యాత్మికంగా మరో పేరు కూడా చెబుతారు. ఎవరైనా మానవులు మరుజన్మ లేకుండా దేవునిలో ఐక్యం కావాలని కోరుకుంటారు. ఇక్కడ నరసింహస్వామిని తాము మళ్లీ పుట్టకుండా ఐక్యం చేసుకోవాలని కోరడంతో ఈ పుట్టకుండ అని పేరు వచ్చింది. అదే కాలక్రమమైన పుట్టకొండ అయింది. స్వామివారు అత్యంత మహిమాన్వితుడు. ఐదు గురువారాలు స్వామిని దర్శించుకుంటే చాలు కోరిన కోరికలు నెరవేరుతాయి. ఇక స్వామివారికి నెలలో వచ్చే రెండు ఏకాదశులు, అమావాస్య, పౌర్ణమితో పాటు మకర సంక్రమణం రోజున అభిషేకాలు చేస్తారు. ఆ అభిషేక జలం శిరసున జల్లుకుంటే చాలు పాపాలు పోతాయి అని భక్తులు నమ్ముతారు. ఈ ఐదు రోజులు, అదే విధంగా ఐదు గురువారాలు వందల సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఈ స్వామివారికి ప్రతి ఏటా భీష్మ ఏకాదశికి కళ్యాణం నిర్వహించడం వందల సంవత్సరాల నుంచి ఆనవాయితీ. అంతటి మహిమాన్వితుడైన స్వామివారి కల్యాణ మహోత్సవాలు ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. పదో తేదీ నుంచి 14వ తేదీ వరకు పగల్పత్తు ఉత్సవాలు, 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాపత్తు ఉత్సవాలు నిర్వహిస్తారు. 20వ తేదీ భీష్మ ఏకాదశి రోజు మధ్యాహ్నం మూడు గంటలకి స్వామివారి రథోత్సవం లక్షలాది మందితో ప్రారంభమవుతుంది. ఈ రథోత్సవంలో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు. ఈ రథోత్సవాన్ని ఎన్నో సినిమాలలో చిత్రీకరించారు కూడా. రథోత్సవంలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నా, కనీసం రథం లాగే తాడు పట్టుకునానా పాపం పోతుందని నమ్ముతారు. దీంతో తొక్కిసలాటలు కూడా జరుగుతాయి.







అలాంటి ఇబ్బందులు లేకుండా వంశపారంపర్య ధర్మకర్త పిఏ అనంత ఆచార్యులు, కార్యనిర్వహణ అధికారి చీమలకొండ వెంకటరమణ మూర్తి, అర్చకులు వెంకటాచార్యులు, తహలీ స్వామి గోపాలకృష్ణ ఏర్పాట్లు పూర్తిచేశారు. రథోత్సవం 20వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తారు. వార్షిక కళ్యాణోత్సవానికి సన్నద్ధమవుతున్నారు. రథోత్సవంలో పాల్గొంటే పిల్లలు లేనివారికి పిల్లలు పుడతారని, వివాహం కాని అవివాహితులకు వివాహాలు అవుతాయని భక్తులు నమ్ముతారు. ఇప్పటికే ఆకాశమంత పందిరి. భూదేవి అంత అరుగులతో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు పూర్తి చేసేసారు. కాకినాడ రూరల్ సీఐ కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెదపూడి, కరప పోలీసులు బందోబస్తు ఏర్పాట్లలో వున్నారు. 20వ తేదీ మంగళవారం భీష్మ ఏకాదశి సందర్భంగా రథోత్సవంతర్వాత21వ తేదీ బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. 22న గరుడవాహనసేవ, 23న అశ్వవాహన నిర్వహిస్తారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని దగ్గరుండి జరిపించేందుకు 50 మంది రామానుజకూటం సభ్యులు తరలివచ్చారు. పదో తేదీ నుంచి 25న శ్రీ పుష్పయాగం అయ్యేవరకు దేశ విదేశాల నుంచి వచ్చిన రామానుజ కూటం సభ్యులంతా ఇక్కడే ఉంటారు. 25వ తేదీ శ్రీ పుష్పయాగం సందర్భంగా స్వామి అమ్మవార్లకు 14 రకాల ప్రసాదాలు నివేదన పెడతారు. ఆ ప్రసాదాల పేర్లు వింటే ఔరా అనిపిస్తుంది. చిట్టి గారెలు, కొబ్బరిబూర్లు, జంతికలు, అప్పాలు, పులిహోర, దద్దోజనం, చక్రపొంగలి, కట్టుపొంగలి, పరమాన్నం, దోశలు, కదంబం, ప్రత్యేకంగా ఉప్పు వేయకుండా కట్టు పొంగలి తయారు చేసి నివేదన పెడతారు. ఇక 24వ తేదీ చక్రస్నానం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఉంటుంది. అదేవిధంగా కళ్యాణానికి ఐదు రోజుల ముందు నుంచి రోజుకో కులంవారికి 50 కేజీల పులిహోర అందజేస్తారు. స్వామివారి రథోత్సవం, కళ్యాణం ప్రతి హిందువు చూసి తరించాల్సిందే అన్న స్థాయిలో ఏర్పాట్లు ఉంటాయి. రథోత్సవం నాడు అన్ని రహదారులు ఇక్కడికే దారి తీస్తాయి. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు, కాకినాడ జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ పులి నారాయణమూర్తి, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్ ఇతర అధికారులు హాజరవుతారని తెలిపారు. పూర్తిగా వివిఐపి దర్శనాలు కోసం ప్రోటోకాల్ పాటిస్తూ భక్తులకు పూర్తిగా ఉచిత దర్శనం కల్పిస్తున్నట్లు ఈవో రమణమూర్తి తెలిపారు.

## జనసేన పార్టీ తొలి పరిచయ వేదిక

### - పార్టీ ఇన్చార్జ్ గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యకర్తలతో కుటుంబ సభ్యుడిగా కలిసిపోతానని ఆ పార్టీ పి. గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన పి. గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలతో పరిచయ సమావేశాన్ని పి.గన్నవరంలోని ఆయన కార్యాలయం వద్ద జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సాధనాల జేడి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారని అన్నారు. జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, స్థానిక ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన కార్యకర్తల సేవలు ఎనలేని వని అన్నారు. వారికి అనునిత్యం అందుబాటులో ఉంటూ జనసేన పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తానని అన్నారు. అదేవిధంగా పి. గన్నవరం మండలంలోని లంకల గన్నవరం, అంబాజీపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైకాపా కార్యకర్తలు సుమారు 100 మంది జనసేన పార్టీలో చేరగా వారికి ఆయన జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం మండల అధ్యక్షురాలు గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి వాసంశెట్టి కుమార్, జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు జెఎస్ఆర్, పోలిశెట్టి రాజేష్, దొమ్మేటి సాయి కృష్ణ, అడబాల తాతకాపు, యన్నాబత్తుల నాగరాజు, కొమ్ముల కొండలరావు, తాటికాయల వెంకటేష్, జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, జనసేన పార్టీ వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ వాహనాలను పట్టుకున్న విజిలెన్స్ & సివిల్ సప్లై అధికారులు..



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గోకవరం రోడ్డు వైపుగా వాహనాల్లో పిడిఎస్ రైస్ తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు 8వ తేదీ తెల్లవారుజామున విజిలెన్స్ మరియు సివిల్ సప్లై అధికారులు స్థానిక పోలీసులతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బావి శెట్టి కన కరాజు అనే వ్యక్తి 54 ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ రైస్ ను ఒక వాహ నంలో తరలిస్తూ పట్టుబడ్డాడు. అదేవిధంగా జొన్నాడ గ్రామానికి చెందిన నల్లమశెట్టి లక్ష్మణరావు అనే వ్యక్తి 20 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గోనేడ నుంచి గోకవరం వైపు తరలిస్తుండగా అతనిని అధికారుల అదుపులోకి తీసుకుని బొలెరో వాహనం పిడిఎఫ్ డిఎన్ఎ స్వాధీనం చేసుకున్నారు. వీరిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్సై ఎం జనార్దన్ రెడ్డి, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జిఎం ఎం కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య అసోసియేట్ ప్రో.ఎం.వి.బి.మురళీకృష్ణకి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** సూరంపాలెంలో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఎం.వి.బి.మురళీకృష్ణ అన్నామలై యూనివర్సిటీ తమిళనాడు నుండి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. అన్నామలై యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా.సి.అంబు అనంత్ నేతృత్వంలో "ఎవల్యూషన్ ఆఫ్ ప్రైవసీ - ప్రేజర్వింగ్ డేటా ట్రాన్స్మిషన్ ఇన్ క్లస్టర్ బేస్డ్ వానెట్ యూజింగ్ మెటా హేరిస్ టిక్ ఆప్టిమైజేషన్ అల్గోరిథం " అనే అంశంపై ఆమె సమర్పించిన థీసిస్‌కుగాను ఈ డాక్టరేట్ పొందారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ & ప్రిన్సిపాల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ వానతి, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, తదితరులు డాక్టర్ ఎం.వి.బి.మురళీకృష్ణని అభినందించారు.

## వాహనదారులకు అవగాహన కల్పించిన సీఐ సన్యాసినాయుడు




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని దూసరపాము గ్రామ శివారు కింద్రరోడ్ జంక్షన్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రతపై సిఐ సన్యాసినాయుడు అవగాహన కల్పించారు. గురువారం రోడ్డు ప్రమాదం నివారణ చర్యలలో భాగంగా వాహనాలు అతివేగంగా నడపడం ప్రమాదకరమని జాతీయ రహదారి విస్తరణలో భాగంగా త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని, ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రికార్డులు సక్రమంగా ఉంచుకొని హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం అపరాధ రుసుము కట్టించుకోవడం జరుగుతుందని సిఐ సన్యాసినాయుడు వివరించారు. ఆటో డ్రైవర్లు, మినీ వ్యాన్ డ్రైవర్లు పరిమితికి మించి పాసింజర్లను ఎక్కించ రాదని, ఓవర్ లోడ్ వేయరాదని ఘాట్రోడ్లో హారన్ తప్పనిసరిగా ఉపయోగించాలని సీఐ అన్నారు. అడిషనల్ ఎస్ ఐ జాన్ కుమార్, పి సి చందు , ఏపీఎస్పీ సిబ్బంది ఉన్నారు.

## గొల్లప్రోలులో కలుషిత మంచినీరు

### - ప్రజారోగ్యానికి ముప్పు





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు నగర పంచాయతీలో కాలంచెల్లిన పైపులైన్ త్రాగునీటి వ్యవస్థ అధ్వానంగా మారింది. గొల్లప్రోలు నగర్ పంచాయతీ వివిధ ప్రాంతాలలో మంచినీరు మురుగునీరుల మారిపోతుంది. మరోపక్క అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు కుళాయిల ద్వారా రంగుమారిన నీరు సరఫరా అవుతుంది ఇదిలా ఉంటే పట్నంలో ప్రథమవార్డుగా చెప్పుకునే సూరంపేట దేవినగరం శివాలయంకాలనీ ఈబీసీకాలనీ దళిత వాడలు జగనన్నకాలనీఏరియాలో మంచినీటి ఎద్దడి గొల్లప్రోలులో ప్రజలు అవస్థలు పాల పాలవుతున్నారు. రానున్నది అసలే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గొల్లప్రోలు నగరపంచాయతీ అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలని గొల్లప్రోలు నగరప్రజలు కోరుకుంటు న్నారు. గత 30 సంవత్సరాల క్రితం పంచాయితీ తరువాత మేజర్ పంచాయతీ ఇప్పుడు నగరపంచాయతీగా విరా జల్లుతున్నా నగరపంచాయతీ.

రోజు ఉదయం సాయంత్రం 20వార్డులలో ప్రజలకు త్రాగునీరు సరపరా మండలంలో తాటిపర్తిలోని వాటర్ వర్క్ నుంచి 20 సంవత్సరాలుగా గొల్లప్రోలు రాయవరం రోడ్డు2 మంచినీటి ట్యాంకులకు సరఫరా అక్కడ నుండి పైపులైన్ ద్వారా కుళాయిలకు ఇప్పుడు త్రాగునీరు విడుదల చేస్తారు. ఈ నేపథ్యంలో నగరప్రజలకు నీటిఅవసరాలు పెరగటంతో నగరపంచాయతీ అధికారులు పట్టణ శివారు పంటపొలాలకు ఏలేరు ప్రాజెక్టుద్వారా సాగునీరు అందించే కాలువలో నీటిఎద్దడి రావడంతో గత రెండు నెలలక్రితం కురిసిన అకాల వర్షాలకు చుట్టుపక్కల పొలాలలో వర్షపునీరు ఏలేరు కలవలోకి వచ్చిచేరటంతో ఆ మురికి నీటిని రంగు మారిన పచ్చని నీటిని అధికారులు నిర్లక్ష్యం వలన వాటర్ సప్లై ట్యాంకు వద్ద స్టోరింగ్ వర్కర్ కొత్తం ఏసు అన్ని తనై వ్యవహరిస్తూ నగరప్రజలకు కలుషిత మంచినీరు కొళాయిల ద్వారాసరఫరా చేస్తున్నారని స్థానికప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ మంచినీరు సేవించడం దేవుడెరుగు రంగుమారిన పశు రనీటినీట "వైపుచూడాలంటేనేప్రజలు బెంబేలెక్కిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు గొల్లప్రోలు నగరపంచాయతీ అధికారులు విడుదల చేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బిఎల్‌వో తన పోలింగ్ కేంద్రం యొక్క ఓటరు జాబితా ఆమూలాగ్రం పరిశీలించాలి

### - ఏ ఒక్క తప్పు లేకుండా జాబితాలోని పేర్లను నిర్ధారణ చేసుకోవాలి - కలెక్టర్ మాధవీలత



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** బీఎల్‌వో తనకు సంబంధించిన ఓటరు జాబితాలో ఓటరు పేరు, ఫోటో గుర్తింపు పరిశీలన చేసి సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం అనపర్తిలోని జిబిఆర్ కళాశాల సమావేశ మందిరం లో అనపర్తి నియోజకవర్గం బిఎల్‌వోలు ఇతర అనుబంధ ఎన్నికల అధికారులతో ఓటరు జాబితా అనుబంధ అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ఒక్కఓటరు తన ఓటు హక్కు తప్పకుండా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలియ జేశారు. ఆ మేరకు స్వచ్ఛమైన ఓటరు జాబితా రూప కల్పనలో బిఎల్‌ఓలదే ప్రధాన పాత్ర అన్నారు. పోలింగ్ శాతం పెంచే క్రమంలో ఓటర్ జాబితా కీలకం అన్నారు. ఓటరు జాబితా లో ఓటరు తన పేరును తనిఖీ చేసే క్రమంలో ఏదైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునే విధంగా బి ఎల్ వో పేరు, ఫోన్ నెంబర్ తప్పకుండాపోలింగ్‌కేంద్రం వద్ద ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఆమేరకుఆర్వో మాధురీ తీసుకున్న చర్యలు కలెక్టర్ కి వివరించారు. క్షేత్రస్థాయిలో బిఎల్వోలు వారి పరిధిలో గల పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండే విధంగా వ్యక్తిగత బాధ్యత తీసుకోనీ, ఈ ఆర్ ఓ దృష్టికి తీసుకుని వెళ్ళాలన్నారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిగాఎంతబాధ్యతాయుతంగావిధులు నిర్వహిస్తా రో.. ఆయా పోలింగ్ కేంద్రాల బిఎల్ వోలు ఆ పోలింగ్ కేంద్రాలకు ఒక కలెక్టర్ మాదిరిగా బాధ్యతా యుతంగా విధులు నిర్వహించా లన్నారు. అప్పుడే ఎన్నికల ప్రక్రియను వాటి లక్ష్యా లను సజావుగా నిర్వహించుకో గలుగుతామని కలెక్టర్ బిఎల్వో లకు సూచించారు. బిఎల్వోలు బాధ్యత సమ్మరీ రివిజన్ మొదలు నాటి నుండి ఎలక్షన్ ప్రక్రియ తేదీ వరకు ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో గల ఓటర్లను జాబితాలో చేర్చే విధంగా ప్రత్యేకమైన బాధ్యత లను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు అందరూ వారి పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా ఆయా కేంద్రాల్లో విద్యుత్తు, లైట్స్, బల్లలు, త్రాగునీరు, ర్యాంపులు మరిన్ని ఇతర మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ దిశగా జిల్లాలోని బిఎల్ఓ లందరూ వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ అన్నారు . ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలను అనుసరిస్తూ విధులు నిర్వర్తించాలని ఇందులో ఎటువంటి తప్పిదాలకు, అలసత్వం కు తావు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ / రాజమండ్రి రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎన్ . తేజ్ భరత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ లో అర్హత గల ఓటర్ తన ఓటు హక్కును వినియోగించడంలో ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండాలని ఆ విధంగా ప్రతి బిఎల్ఓ జాబితాలను సక్రమముగా ఎటువంటి తప్పులు లేకుండా సరిదిద్దాలని స్పష్టం చేశారు. నియోజక వర్గ ఓటరు జాబితా విషయంలో మన నియోజక వర్గం రోల్ మోడల్ గా నిలిపేందుకు నిబద్ధత కలిగి ఉండడం చాలా ముఖ్య మని కోరారు. పోలింగ్ కేంద్రాలకు వొచ్చి ఓటు హక్కు వినియోగించే దివ్యాంగుల ఓటర్లకు అనుగుణంగా రాంప్స్ సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం వివిధ బాధ్యతలు చేపట్టవలసి అధికారులు ఆమేరకు పోలింగ్ కేంద్రాలకు సంబందించి దివ్యాంగ ఓటర్లను గుర్తించాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి లోపలకి బయటకు వెళ్లే మార్గం తెలిసే విధంగా బోర్డ్ ఏర్పాటు చేయాలనీ ,ఆ కేంద్రానికి కావలసిన ఫర్నిచర్ లైటింగ్, త్రాగునీరు వంటి వసతులనుసమకూర్చేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ఉంటుందని అందుకు అనుగుణంగాపూర్తిస్థాయివిద్యుత్‌చాలా అవసరమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంట అనపర్తి ఆర్ వో ఎమ్. మాధురీ, ట్రైనీ డిప్యూటీ కలక్టర్ పి. సువర్ణ డీసి సహాయ ఈ ఆర్ వో లు అనపర్తి బి. నాగరాజు నాయక్, బిక్కవోలు డి. సునీల్ బాబు, రంగంపేట లతీఫ్ బాషా, పెదపూడి ఇంఛార్జి డిటి రామచంద్రారెడ్డి, కళాశాల అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## పిఠాపురం ఆర్.ఓ.బికి రూ.15కోట్లు మంజూరు చేయండి

### - కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జికి అదనపు నిధులు 15 కోట్లు మంజూరు చేయాలని జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కారీని కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ కోరారు. పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఉప్పాడ గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జి ) నిర్మాణం కొరకు కేంద్ర జాతీయ రహదారుల శాఖ ద్వారా సేతుభందన్ పథకంలో భాగంగా రూ. 45 కోట్లు మంజూరు చేశారని, సంబంధితఅధికారులు సర్వే చేసి నిర్మాణ ఎస్టిమేట్స్ తయారు చేయగా పూర్తి బ్రిడ్జి నిర్మాణం కోసం అదనంగా మరియొక రూ 15 కోట్లు నిధులు అవసరం అవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిన నివేదిక ప్రకారం వెంటనే నిధులు మంజూరు చేయాలని, నిర్మాణ పనులు ప్రారంబించెలా అధికారులను ఆదేశించాలని కోరారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి... భూసేకరణ కోసం రూ. 39కోట్లు మంజూరు చేశారని, సంబంధిత పనులు రెవెన్యూ అధికారులు చేస్తున్నారని అన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
9 ఫిబ్రవరి 2024


## రూ.6.7 లక్షలు శ్రీ మరిడమ్మ హుండీ ఆదాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు గురువారం ఉదయం దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త చైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమీషనర్ చేట్రోలు రామ మోహనరావు, దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ చల్లా ఉదయ బాబు నాయుడుల సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు తెలుపుతూ ది.10-8-2023 నుండి 8-2-2024 వరకు (180 రోజులకు) మధ్య కాలం హుండీలను తెరవగా రూ.6,07,435/- లు హుండీల ద్వారా దేవస్థానమునకు ఆదాయం సమకూరినట్లు అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, అర్చకులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయకుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, జె.తిమ్మాపురం గ్రామంలో మీనవల్లి శ్రీనివాసరావు తోటలో పెద్దాపురం మండల ఉద్యానవన శాఖ మరియు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారిణి ఎస్.సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీ మరియు తెగుళ్ళ వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ మేనేజర్ కె.వెంకటేశ్వరరావు రైతులనుద్దేశించి మాట్లాడుతూ గెలల కోత మరియు నాణ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ డి.ఎల్.వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి ఎం.వెంకటేశ్వరరావు, వీహెచ్ఏలు కె.జ్యోతి, సిహెచ్.విజయదుర్గ, కంపెనీ క్షేత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి నియోజక వర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలన

- తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలి
- స్థానిక పోలింగ్ కేంద్రం వద్ద బీఎల్వో పేరు ఫోన్ నెంబర్ తప్పని సరి
- స్కూల్ విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి
- జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ మాధవీలత



**అనపర్తి , మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం వినియోగించే ఈ వి ఎమ్ అనుబంధ యూనిట్స్ , పోలింగ్ మెటీరియల్ భద్ర పరిచి , సామాగ్రి పంపిణికి సమగ్ర కార్యాచరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత స్పష్టం చేశారు. గురువారం ఉదయం స్థానిక శ్రీ రామారెడ్డి జెడ్పీపి బాలుర ఉన్నత పాఠశాలలో అనపర్తి నియోజక వర్గం కోసం ప్రతిపాదించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని , స్ట్రాంగ్ రూమ్ ను రిటర్నింగ్ అధికారి ఎమ్. మాధురీ, ఇతర అధికారులతో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ , ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించే క్రమంలో ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలలో భాగంగా అనపర్తి నియోజక వర్గం పరిధిలోని స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలనీ పరిశీలించినట్లు తెలిపారు. ఈ కేంద్రం నుంచి నియోజక వర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు ఈవిఎమ్ పరికరాలు, ఇతర పోలింగ్ మెటీరియల్ పంపడం జరుగుతుందనీ అన్నారు. ఇందుకోసం అనువైన భవనాన్ని ఎంపిక చేయటం, అదే ఆవరణలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ కూడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియ చేశారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలింగ్ కేంద్రాల వారీగా సెక్టర్ల ను ఏర్పాటు చేసి, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకి వాటినీ అప్పగించడం జరుగుతుందనీ అన్నారు. ఇందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

**-పోలింగ్ కేంద్రం పరిశీలన :**అనపర్తి నియోజక వర్గ పరిధిలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ మాధవీలత పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వివరాలూ, బి ఎల్ వో పేరు, ఫోన్ నెంబర్ పోలింగ్ కేంద్రం రూమ్ వద్ద, అదేవిధంగా స్కూల్ ఆవరణ లోనికి ప్రవేశించే గోడమీద ఆ కేంద్రం లోని మొత్తం పి ఏస్ వారీగా బీఎల్ వో వివరాలు, ఫోన్ నెంబర్ లను ఓటర్ల కోసం అందుబాటులో ఉండేలా ప్రదర్శించాలని ఆదేశించారు. -స్కూల్ విద్యార్థులతో ముఖాముఖి :స్కూల్ ఆవరణలో ఉన్న తంగతి గదిని కలెక్టర్ మాధవీలత సందర్శించి, విద్యార్థిని లతో ముఖాముఖి సంభాషించారు. చదువు విషయంలో బెరుకు లేకుండా చదవాలని అప్పుడే భాషపై పట్టు సాధించడం సాధ్యం అవుతుంది అన్నారు. దామినినీ చూసి స్ఫూర్తి పొందాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందనీ, ఆమేరకు విద్యార్థులు కూడా ఇష్టంతో చదవాలని, ఆమేరకు ఉపాధ్యా యులు కూడా ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట అనపర్తి ఆర్ వో ఎమ్. మాధురీ, సహాయ ఈ ఆర్ వో లు అనపర్తి బి. నాగరాజు నాయక్, బిక్కవోలు డి.సునీల్ బాబు, రంగంపేట లతీఫ్ బాషా,పెదపూడి ఇంఛార్జి డిటి రామచంద్రా రెడ్డి, కళాశాల అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ముంపు నివారణకు చర్యలు

- ఒమ్మి బిందుమాధవీ రఘురామ్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట ముంపుకు ప్రధాన కారణం అయిన వీరమ్మ చెరువు కాలువ డీ సిల్టింగ్ పనులు మరియు కల్వర్టు నిర్మాణం నిమిత్తం జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చౌదరి కలెక్టర్ ఆదేశానుసారం వీరమ్మ చెరువు కాలువను పరిశీలించి అంచనాలు రూపొందించారని జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ తెలియజేసారు. మొన్న జరిగిన జడ్పీ సర్వ సభ్య సమావేశంలో ఈ కాలువ పనులు చేపట్టి జగ్గంపేట ముంపు నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికా శుక్లా గారిని వ్రాత పూర్వకంగా కోరడం జరిగిందని, దానికి స్పందనగా ఈరోజు జిల్లా స్థాయి అధికారులు కాలువను పరిశీలించి అంచాలను తయారు చేస్తున్నారని తెలియజేసారు, సుమారు 20 లక్షలతో డీ సిల్టింగ్ పనులు, మారిశెట్టి వారి వీధి వద్ద ఒక కల్వర్టు నిర్మాణం చేయాలని ప్రతిపాదనలు పంపుతున్నట్టు తెలియజేసారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పర్యటన లో రాష్ట్ర స్థాయి నాయకులు ఒమ్మి రఘురామ్, ఆర్ డబ్ల్యు యస్ జె ఈ రాంజీ, పంచాయితీ కార్యదర్శి గణేష్ బాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సింధు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇల్లు ఇస్తారా..? ఇవ్వరా..?

- కోట కౌన్సిల్ సమావేశంలో సభ్యులు డిమాండ్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణంలో గత ప్రభుత్వం లో నిర్మించిన టిడ్కో ఇళ్లను నేటి వరకూ లబ్ధిదారులకు ఎందుకు అందచేయలేదని 13వ వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు మున్సిపల్ అధికారులను నిలదీశారు..సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో కో ఆప్షన్ ఎన్నిక పూర్తి అయిన అనంతరం కౌన్సిలర్ నేతల హరిబాబు మాట్లాడుతూ పక్క మున్సిపాలిటీ అయిన పెద్దాపురంలో టిడ్కోఇళ్లను లబ్ధిదారులకు అందచేయడం జరిగిందని సామర్లకోటలో మాత్రం ఇప్పటివరకూ ఎందుకు అందచేయలేదని ప్రశ్నించారు. లక్షలాది రూపాయలు చెల్లించిన లబ్ధిదారులకు నేటి వరకూ ఇల్లు అందచేయకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు..ఇదే పరిస్థితి కొనసాగితే తానే టిడ్కో ఇళ్లకు వేసిన తాళాలు బద్దలు కొట్టి లబ్ధిదారులకు అందచేస్తానని హెచ్చరించారు. దీనిపై కమిషనర్ రామారావు మాట్లాడుతూ సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.

## మున్సిపల్ కో ఆప్షన్‌గా మన్యం చంద్రరావు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మున్సిపల్ కోఆప్షన్ ఎన్నిక ప్రక్రియ గురువారం సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు.మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మొదటి కో ఆప్షన్ సభ్యునిగా కొనసాగుతున్న దవులూరి సుబ్బారావు ఇటీవల రాజీనామా చేయగా కౌన్సిల్ ఆమోదించడం జరిగింది.అనంతరం సామర్లకోట మున్సిపల్ కార్యాలయం నుండి నూతన కో ఆప్షన్ ఎన్నికకు ధరఖాస్తులు కోరిన విషయం విదితమే.కాగా గురువారం నిర్వహించిన మొదటి కో ఆప్షన్ ఎన్నిక నిర్వహించారు. కో ఆప్షన్ పదవి కి సంబంధించి ఇటీవల వైకేపీ లో చేరిన మాజీ సీనియర్ కౌన్సిలర్ మన్యం చందర్రావు పేరు ఒకటే దరఖాస్తు రావడంతో కో ఆప్షన్ ఎన్నిక ఏకగ్రీవం కాబడింది. వైస్ చైర్మన్ వూబా జాన్ మోజేస్ మన్యం చంద్రరావు ను ప్రతిపాదించగా కౌన్సిల్ సభ్యులు అందరూ ఆమోదించడం జరిగింది.అనంతరం మున్సిపల్ కమీషనర్ జె.రామారావు కో ఆ సభ్యునిగా చంద్రరావు పేరు ఏకగ్రీవం కాబడినట్లు ప్రకటించారు.కౌన్సిల్ .సమావేశానికి ముందుగా ఇటీవల మృతి చెందిన కౌన్సిలర్ నక్కా లలిత,మరియు మాజీ కౌన్సిలర్ పొడుగు చిట్టిబాబు లకు రెండునిమిషాలపాటు మౌనం పాటించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సమావేశాన్ని కొనసాగించారు. అనంతరం వైకేపీ పెద్దాపురం ఇంచార్జ్ దొరబాబు మన్యం చంద్ర రావును అభినందించారు.

## జనసైనికుడి కుటుంబానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూ.5 లక్షల సాయం అందజేత



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకులవారి పాలెం గ్రామం జనసేన క్రియాశీల కార్యకర్త కోలా మణికంఠ సాయి ఇటీవలే ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న మండల నాయకులు నల్లాకులవారిపాలెం గ్రామ నాయకులు మరణించిన జనసైనికుడికి క్రియాశీల సభ్యత్వం వుందని నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బీవీఎస్ఎన్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. జనసేన కార్యాలయం సిబ్బంది తో ప్రసాద్ మాట్లాడి భీమా చెక్కు వచ్చేలా కృషి చేశారు. ఫిబ్రవరి 7 వ తేదీ గురువారం జనసైనికుడి కుటుంబ సభ్యులు ను పెరవలి మండల అధ్యక్షులు పిప్పర రవి, జనసేన టీడీపీ సమన్వయ కర్త, బీసీ నాయకులు పాలా వీరాస్వామి మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంకి తీసుకెళ్లారు. మృతి చెందిన జనసైనికుడి తల్లితండ్రులు కోలా వెంకట శ్రీనివాసు , పార్వతి లకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 5 లక్షల చెక్కును అందచేసి, మీకు పార్టీ అండగా వుంటాది అని అన్నారు. ఈ సందర్భంగా ప్రమాదంలో మరణించిన జనసైనికుడి తండ్రి మాట్లాడుతూ మా కుమారుడు లేక ధైర్యం కోల్పోయి , బాధలో వున్న మా కుటుంబానికి పవన్ కళ్యాణ్ నేను వున్నాను అధైర్య పడకండి అని భరోసా ఇచ్చారని 5 లక్షలు మా జీవనానికి ఉపయోగ పడతాయి అని అన్నారు. బాధలో వున్న మమ్మల్ని కళ్యాణ్ వద్దకు తీసుకెళ్లిన జిల్లా అధ్యక్షులు కొటికలపుడి చినబాబుకి, నియోజకవర్గ సమన్వయకర్త బీవీఎస్ఎన్ ప్రసాద్‌కి, మండల అధ్యక్షులు పిప్పర రవికి, క్రియాశీల వాలంటీర్ నల్లాకులవారిపాలెం ఉప సర్పంచ్ కోలా శ్రీను, గ్రామ అధ్యక్షుడు కోపెల్ల నాని, పట్టాభి తదితర గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వండి

- పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అర్హులైన నిరుపేదలకు గుర్తించి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. పిఠాపురం పట్టణానికి సంభందించి 15వ వార్డులో ఇటీవల ఇచ్చిన జగనన్న ఇళ్ళ పట్టాలు భూములు, ఆస్తులు ఉన్నవారికే ఇవ్వడం జరిగిందని, అర్హత ఉన్న లబ్దిదారులకు మంజూరు చేయలేదన్నారు. రాజకీయ నాయకులు నిరుపేదలకు పట్టాలు రాకుండా చేసారని, వారికీ సంభందించిన సొంత వారిని అర్హులుగా గుర్తించి, వారికే కేటాయించారని పేర్కొన్నారు. గౌరవ జగన్ మోహన్ రెడ్డి అర్హత ఉన్న ప్రతి పేదవాడికి పట్టాలు మంజూరు చేసి, రోడ్లు, డ్రైన్స్, విద్యుత్ మరియు అన్ని సౌకర్యాలు కల్పించి ఇస్తామని తెలియజేసారని, తెలుగుదేశం పార్టీకి చెందిన సానుభూతిపరులకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని, వైఎస్ఆర్సిపి నాయకులు ఇళ్ళ పట్టాలు పేరుతొ పట్టా ఒకదానిపై 60 వేలు రూ.లు వసూలు చేస్తున్నారని ఆరోపణ చేసారు. ఆస్తులు ఉన్నవారికి, ఒకే ఇంట్లో రెండు లేదా 3 పట్టాలు పొందినవారు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు స్టంట్ లో భాగమే ఈ ఇళ్ళ పట్టాలు పంపిణి అని, ఇన్ని రోజులు ఈ పేదవారు కనపడలేదా అని, తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఇచ్చిన టిడ్కో గృహాలు పూర్తి అయినా... నేటికి లబ్దిదారులకు అందించకుండా నిరుపేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అపార్ట్ మెంట్స్ పూర్తిగా గోడలకు బీటలు వచ్చేసినా... నేటి వరకూ ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో జగన్ ఉన్నారని, ఇప్పుడు మీరు ఇస్తున్న ఇళ్ళ పట్టాలు పేదవారికి పనికిరావని, ఎక్కడ కూడా ఫిల్లింగ్ చేయకుండా ఉన్నాయన్నారు. అధికారులు సమగ్ర పరిశీలన చేసి, అర్హులని గుర్తించి పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డం భాస్కర రావు, పిల్లి చిన్న, కొండేపూడి సూర్యప్రకాష్, దేవరపల్లి రామారావు, కౌన్సిలర్ లు అల్లవరపు నగేష్, రాయుడు శ్రీను, కోళ్ళ బంగారు బాబు, మరియు నల్లా శ్రీను, రావుల రమేష్, పెదిరెడ్ల నందిబాబు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# యాత్ర 2 విడుదల వేడుకలు

- బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచి రఘురామ్ ఆధ్వర్యంలో వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** వై యస్ రాజశేఖరరెడ్డి పరిపాలనా విధానం, రాజన్న మరణం అనంతరం జరిగిన పరిణామాలు, ఎదుర్కొన్న ఇబ్బందులు, జగనన్న పాదయాత్రను కళ్ళకు కట్టినట్టు చూపించిన చిత్రం యాత్ర2 అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేటలో కృష్ణవేణి థియేటర్ దగ్గర యాత్ర 2 సినిమా విడుదల సందర్భంగా పార్టీ నాయకులు అభిమానులతో కలసి బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచి వేడుకల జరిపారు. జగన్ రియల్ హీరో అని, సినిమా నాయకుల ను మించిన అభిమానం,క్రేజ్ పేదలకు మేలు చేసి సంపాదించారని అన్నారు. దేవుడు నమ్మకం అని రాజన్న నిజం అన్న సినిమాలో రాజన్న నిజ జీవితంలో అక్షర సత్యం అన్నారు. నేను విన్నాను, నేను ఉన్నాను అని ముఖ్యమంత్రి అయ్యి రాజనన్న ను మించి సుపరిపాలనతో పేదలకు మేలు చేసి ఈరోజు రాజన్న తరువాత జగనన్న పేదలకు దేవుడయ్యాడు అన్నారు.పార్టీలకు కార్యకర్తలే బలం అని చూపారన్నారు. ఈ చిత్రం చాలా బాగుంది అని అందరూ చూసి ఆదరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తులా రామారావు గారు, ఎంపీటీసీలు చెరుకూరి జయరాజు, ఆకుల శ్రీధర్, గొల్లపల్లి శ్రీను, కొట్టు శివరామకృష్ణ, కీలపర్తి వీరబాబు, రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో డిజిటల్ డైలమా అవగాహన కార్యక్రమం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో మానవ శ్రేయస్సు పై సోషల్ మీడియా మరియు మొబైల్ వినియోగం యొక్క ప్రభావాన్ని ఆవిష్కరించే డిజిటల్ డైలామా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి విశ్రాంత అడిషనల్ పోలీస్ సూపరింటెండెంట్, ప్రముఖ ఇంద్రజాలికుడు,మనస్తత్వవేత్త డా. మనోహర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా డా.మనోహర రావు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రాముఖ్యత విద్యలో సోషల్ మీడియా సానుకూల మరియు ప్రతికూల అంశాల పై విద్యార్థులతో కూలంకషంగా చర్చించారు. ప్రతి విషయంలో సత్ఫలితాలు దుష్ఫలితాలు ఉంటాయని విద్యార్థి దశలో విజ్ఞతతో ఆలోచించి మీకు అవసరమైన విషయాల గురించి తెలుసుకోవాలని అవసరం చెత్త విషయాల జోలికి పోకూడదని సూచించారు. కార్యక్రమం ఆద్యంతం విజ్ఞానదాయకంగా విజయవంతంగా జరిగింది. ఆదిత్య యాజమాన్య తరుపున డా. మనోహర రావు ను ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, డీన్. డా. ఎస్. రమాశ్రీ, డీన్ ప్రో. వి. సత్యనారాయణ తదితరులు దుశ్శాలువతో సత్కరించారు. డా. కె. స్వరూప నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రో. వి. సునీత, గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని సన్నిధిలో భీష్మ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష



**అన్నవరం, మేజర్ న్యూస్ :** అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంకు ఈనెల 20 తేదీన భీష్మ ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సౌకర్యం కల్పించాలని , వైదిక కార్యక్రమాల పై నిర్వహణపై బుధవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామచంద్ర మోహన్ వైదిక కమిటీ సభ్యులు, ఏఈవోలు, సూపరింటెండెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా రత్నగిరికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని అలాగే శ్రీ స్వామివారి వ్రతం ఆచరించేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని వాళ్లకి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని సూచించారు. రత్నగిరి కి విచ్చేసే భక్తుల రద్దీ దృశ్య భీష్మ ఏకాదశి రోజు తెల్లవారుజామున రెండు గంటల నుండి వ్రతాలు,మూడు గంటల నుండి సర్వదర్శనాలు ప్రారంభించాలని నిర్ణయించారు. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల సిబ్బంది సమన్వయం పాటించాలని సూచించారు. అలాగే భక్తులకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పులిహోర, దద్దోజనం ప్రసాదాన్ని పంపిణీ చేయాలని, దర్శనం లైన్లో జల ప్రసాదం సప్లై చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, ఏఈవో , పి ఆర్ ఓ దామెర కృష్ణారావు, దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడకు వెలుతున్న ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకున్న పెరవలి పోలీస్ వారు

- ఆశ వర్కర్లకు సంఘీభావం ప్రకటించిన తెదేపా, జనసేన నాయకులు




**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు వారి డిమాండ్ల సాధన కోసం సిఐటి నాయకులు వారి సంఘ నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు చలో విజయవాడ కార్యక్రమానికి ఫిబ్రవరి 8వ తేదీ గురువారం విజయవాడ వెళుతుండగా పెరవలి అభయాంజనేయ స్వామి ఆలయ సెంటర్ వద్ద ఆశ వర్కర్లు ప్రయాణిస్తున్న ఐదు ఆటోలను ఆశ వర్కర్లను పెరవలి పోలీసు వారు పోలీస్ స్టేషన్ కు తరలించారు. పెరవలి పోలీస్ స్టేషన్ దగ్గర ఆశా వర్కర్లు ఉన్న సంగతి తెలుసుకొని తెలుగుదేశం జనసేన కార్యకర్తలు నాయకులు పెరవలి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆశ వర్కర్లకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ బొడ్డు రామాంజనేయులు సలాది శ్రీహరి రంగనీడి కట్లయ్య సలాది కృష్ణమూర్తి పంపన మాఒళ్ళు హనుమంతు రెడ్డి సత్యనారాయణ వేంద్ర వెంకట రామ్మూర్తి నల్ల సురేంద్ర కంటిపూడి సూర్యనారాయణ దాసం నాగరాజు శేషు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట బచ్చు ఫౌండేషన్ విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు గురువారం నిర్వహించారు. కంటి చూపు పిల్లల మానసిక శారీరక పెరుగుదల మరియు విద్య ప్రగతి పై ప్రభావం చూపుతుందని, విద్యార్థి దశ లోనే కంటి పరీక్షల ద్వారా భవిష్యత్తు లో నేత్ర సమస్యలు,దృష్టి లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకునే వీలుంటుందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు. సంకురాత్రి ఫౌండేషన్, శ్రీ కిరణ్ నేత్ర వైద్య సంస్థ ఆధ్వర్యం లో ఉచిత కంటిపరీక్షలు నిర్వహించారు. దానిలో సుమారు 500 మంది విద్యార్థులకు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ప్రోగ్రాం మేనేజర్ శివ గణేష్, వైద్య సిబ్బంది సరిత,అనిత రమ్య లు పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఏ.ఎల్.వి.కుమారి, కే శ్రీనివాస్, జి.గోవిందు, వి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మానందపురంలో వై.యస్.ఆర్ ఆసరా 4వ విడతా సంబరాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండల అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన ఘనంగా బ్రహ్మానందపురం జగనన్న లేఔట్ నందు సామర్లకోట మండలం పవర, పంద్రవాడ, నవర, అచ్చంపేట పనసపాడు ,గొంచాల చంద్రంపాలెం, ఉండూరు, కాపవరం వేమవరం గ్రామాల ఆసరా లబ్ది దారులతో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధులు విడుదల కార్యక్రమం లో భాగంగా మండల అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు ద్వారా మహిళలను అన్ని రంగాలలో ఆదుకుంటున్నారని అన్నారు.. రానున్న ఎన్నికల్లో దవులూరి దొరబాబుని పెద్దాపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా గా పోటీ చేస్తున్నారని ప్రజలు అందరు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. సామర్లకోట మండల పరిధిలో గల డ్వాక్రా మహిళా సంఘాలకు 12 కోట్ల 30 లక్షలు చెక్కును మహిళలకు బొబ్బరాడ సత్తిబాబు చేతుల మీదుగా అందచేశారు. మంలో ఎంపీడీవో శ్యాం సుందర్ మరియు జడ్పిటిసి ఎలిశెట్టి అమృత, వైసిపి నాయకులు, మెప్మా ఏపిఎం ప్రశాంతి సిబ్బంది,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
9 ఫిబ్రవరి 2024



## నేడు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణి



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, పులిమేరు పిహెచ్‌సి పరిధిలో ఉన్నటువంటి 21 ప్రభుత్వ స్కూల్స్, 33 అంగన్‌వాడీ సెంటర్లు, 13 ప్రైవేటు కాలేజీలలోను ఉన్నటువంటి 6,203మంది పిల్లలకు ఎన్‌డిడి జాతీయ నులుపురుగుల నివారణలో భాగంగా ఆల్‌బెండజోల్ మాత్రలు శుక్రవారం విద్యార్థులచే మింగించబడునని, పిహెచ్‌సి వైద్యురాలు డా.శ్రావణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పిహెచ్‌సి పరిధిలోని ఆరోగ్య సిబ్బంది మరియు టీచర్స్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడునని వైద్యురాలు శ్రావణి తెలిపారు. దీనిలో భాగంగా గురువారం పెద్దాపురం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం.ఉషారాణి చేతుల మీదుగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు బి.ఆర్.కె.చౌదరి, ప్రభాకర శర్మ, హౌసింగ్ ఏఇ చదలవాడ సుబ్రహ్మణ్యేశ్వరరావు, పిహెచ్‌సి సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో గల ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మట్టే శ్రీనివాసరావు పర్యవేక్షణలో సేవా సంఘం నిధుల నుండి కమిటీ మెంబర్ల నిర్ణయం మేరకు బియ్యం రేట్ల పెరుగుదలను గమనిస్తూ సుమారు 120 కుటుంబాలకు గురువారం కుటుంబానికి 20 కెజిల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సంఘ సభ్యులు తెలుపుతూ ప్రతి సంవత్సరం కుల మతాల భేదం లేకుండా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సహాయం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధి గోపాల్, శ్రీరాం ప్రకాష్, అద్దేపల్లి చినబాబు, వేముల రాంబాబు, బొండాడ పెరుమాళ్ళు, మండవిల్లి సూర్యనారాయణ, గ్రంధి రాజేష్, తమ్మన మైనరబాబు, ఆత్కూరి రాధాకృష్ణ, దేవత రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు "ఆల్ ది బెస్ట్ "

**- జిల్లా తరఫున 10 బృందాల ద్వారా 114 మంది హాజరు**
**- జిల్లా నుంచి రెండు బస్సుల్లో బయలు దేరిన క్రీడాకారులు**
**- జేసీ ఎన్. తేజ్ భరత్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో మొదటి స్థానంలో నిలిచిన 114 మంది క్రీడాకారులు విశాఖపట్నం పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి ఆడుదాం ఆంధ్రా బస్సులు బయలుదేరి వెళ్ళాయి.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్ . తేజ్ భరత్ మాట్లాడుతూ, జిల్లా తరపున ఐదు క్రిడాంశాల్లో క్రికెట్, కబాడి , కోకో, వాలీబాల్, బ్యాట్ మెంటన్ విభాగాల్లో పురుషులు, స్త్రీ బృందాలు పాల్గొన్నట్లు తెలిపారు. మొత్తం ఈ బృందాలలో కలిపి 114 మంది విశాఖ పట్నం బయలు దేరినట్లు తెలిపారు. క్రికెట్ పోటీలలో విజేతలు (సచివాలయం) పురుషుల జట్టు విజేతలు : మొదటి స్థానం అనపర్తి సచివాలయం -4 , మహిళా జట్టు విజేతలు : గోపాలపురం - దేవరపల్లి -1 సచివాలయం, బ్యాట్ మెంటన్ పోటీల విజేతలు పురుషుల విభాగంలో విజేతలు .. మొదటి స్థానం - నిడదవోలు , మహిళా విభాగంలో విజేతలు... మొదటి స్థానం - రాజమహేంద్రవరం అర్బన్ , వాలీబాల్ పోటి .... విజేతలు పురుషుల విభాగంలో మొదటి స్థానం - కొవ్వూరు - దారవరం, మహిళా విభాగంలో ... మొదటి స్థానం - అనపర్తి - ఉలపల్లి, కబడి పోటీ విజేతలు పురుషుల విభాగంలో .. మొదటి స్థానం - కొవ్వూరు - చిక్కాల -1 , మహిళా విభాగంలో ... మొదటి స్థానం - జగ్గంపేట-వెదురుపాక, ఖో ఖో పోటి విజేతలు పురుషుల విభాగంలో .. మొదటి స్థానం - గోపాలపురం, మహిళా విభాగంలో .. మొదటి స్థానం - రాజానగరం సచివాలయం బృందాలు బయలు దేరి వెళ్ళాయి.
-క్రీడా వేదికలు... క్రికెట్ పోటీలను రైల్వే స్టేడియం, ఆంధ్రా మెడికల్ కాలేజీ స్టేడియం, కేవికే స్టేడియం, కొమ్మాడి , డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, (గ్రౌండ్-బి), ఆంధ్రా యూనివర్సిటీ ఔట్ డోర్ (గ్రౌండ్ డోర్) జరుగుతాయని తెలిపారు. వాలీబాల్ పోటీలు ఆంధ్రా యూనివర్సిటీ ఔట్ డోర్ గ్రౌండ్ , కబాడి పోటీలు జిమ్నాస్టిక్స్ హాల్ జమ్నాఈజం ఇండోర్ హాల్స్, ఖో-ఖో పోటీలు ఆంధ్రా యూనివర్సిటీ జిమ్నాసియం అవుట్ గ్రౌండ్, బ్యాడ్మింటన్ పోటీలు జి.వి.ఎమ్.సి. ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా తరపున నోడల్ అధికారిగా జిల్లా క్రీడా అధికారి ఎమ్ వివి శేషగిరి, బాస్కెట్ బాల్ కోచ్ ఎన్ ఎమ్ దాస్ విశాఖపట్నం కి పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ ఆర్ సి ఎస్ డి సి కృష్ణ నాయక్, యోగా కోచ్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల సందర్శించిన ఈఆర్వో వెంకటరావు

**- సదుపాయాలు, సమస్యలపై ఆరా**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పోలింగ్ స్టేషన్‌లో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు ఉన్నాయా? ఏమైనా వసతుల కొరత ఉందా ? అంటూ కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఆయా పి.ఎస్.లలోని సిబ్బందిని ఆరా తీశారు. గురువారం ఆయన కాకినాడ డైరీఫారం, దుమ్ములపేట, పర్లోపేట, సాంబమూర్తినగర్, రాజాజీవీధి, సంజయ్‌నగర్ ప్రాంతాల్లోని దాదాపు 40 పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపద్యంలో ఆయా పోలింగ్‌స్టేషన్లలో ఉన్న వసతులను స్వయంగా పరిశీలించారు. విద్యుత్, మంచినీరు, ఫర్నీచర్, ర్యాంపులతోపాటు ఇతర సౌకర్యాలు ఉన్నాయో లేదో ఆరా తీశారు. ఎక్కడైనా సదుపాయాల కొరత ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. ఆయా సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సంబంధిత పోలింగ్‌స్టేషన్ల సూపర్‌వైజర్లు, బిఎల్‌వోలు, ఇతర ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మహిళల నైపుణ్యాభివృద్ధి కేంద్రం

**- కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహణలో త్వరలోనే ప్రతాప్‌నగర్‌లోని శిశు, మహిళాభివృద్ధి నైపుణ్యకేంద్రానికి శాశ్వత భవనం సమకూరనుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన నేపద్యంలో కమిషనర్ వెంకటరావు గురువారం భవనాన్ని సందర్శించారు. అక్కడ నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావు మాట్లాడుతూ రూ.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో శాశ్వత భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు. అదే ప్రాంగణంలో శిశుగృహాన్ని నిర్మించి మహిళా శిశు సంక్షేమ విభాగానికి అప్పగిస్తామని చెప్పారు. ఎన్నో ఏళ్ళు రెడ్‌క్రాస్ ద్వారా స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్‌ను నిర్వహిస్తున్నామని, ఇప్పుడు శాశ్వత భవనాన్ని సమకూరుస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట పలువురు రెడ్‌క్రాస్ సిబ్బంది ఉన్నారు.

## ఆశా వర్కర్ల అక్రమ అరెస్టును ఖండించిన సిఐటియు అధ్యక్షురాలు టిపి.లక్ష్మి



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలపై చలో విజయవాడ వెళుతున్న ఆశ వర్కర్లను అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయటాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ భగత్ దేవరపల్లి మండలం సిఐటియు అధ్యక్షురాలు టి పి లక్ష్మి తీవ్రంగా ఖండించారు. దేవరపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించిన ఆశ వర్కర్లను పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద ఆశలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించటం చేతకాక ముందస్తుగా నిర్బంధించడం దారుణమన్నారు. పాదయాత్రల పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన నిరసన హక్కును కాలరాయటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి ఆశాలు చేస్తున్న వెట్టి చాకిరి ఎందుకు కనబడటం లేదని ప్రశ్నించారు. ప్రజా ఉద్యమాల్ని అనగదొక్కాలని చూస్తే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నమనేని సత్యనారాయణ, కే రత్నాజీ, ఆయినపర్తి శ్రీనివాస్, మరపట్ల మోహన్ కళ్యాణ్, ఆశా యూనియన్ నాయకులు ఎం వెంకటలక్ష్మి, కే బుజ్జమ్మ, టి భారతి, ఎం సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీ -జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో వైసిపి ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేయడానికి మరొక అంకెల గారడి బడ్జెట్ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశ పెట్టారని జగ్గంపేట మండలం ఇర్రి పాక శివాలయం వద్ద జ్యోతుల నెహ్రూ మీడియాతో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండంత బడ్జెట్ అంచనాతో కేటాయించేది గోరంత అని 13 వేల కోట్ల రెవెన్యూ లోటును 44 వేల కోట్లకు, 35వేల కోట్లకు ద్రవ్య లోటును 60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేనని ఆయన ఎద్దేవా చేశారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్లో కొత్త అంశాలు లేవని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పు 11.58లక్షల కోట్లకు చేరిందని అన్నారు. మద్యం బ్రాండ్ల ద్వారా 16000 కోట్ల రూపాయలు, కార్పొరేషన్ హామీలు 1,10,603 కోట్లు అని, కార్పొరేషన్ తనకాలు94,928 కోట్లు అని కాంట్రాక్టర్ లకు పెండింగ్ బిల్లులు 95,400 కోట్లు అని ఈ ప్రభుత్వ పాలనలో ఇవన్నీ రెట్టింపు అయ్యాయని నెహ్రూ అన్నారు. 2019 టిడిపి ప్రభుత్వం తీసుకున్న దానికంటే నాలుగు రెట్లు ఎక్కువ అప్పులు చేసి అప్పుల ఆంధ్రప్రదేశ్ గా జగన్ అండ్ కో మార్చింది అన్నారు. ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి స్కీము ఒక స్కామ్ గా మారిందని అన్నారు. ఈ ప్రభుత్వంలో ధరలు పెరిగాయని, ప్రజలపై పన్నుల భారం విపరీతంగా పడిందని రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా విపరీతంగా పెరిగినవి అన్నారు. విద్యార్థులకు అందించిన ట్యాబుల్లో కూడా 1000 కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. నాడు నేడు పేరుతో పాఠశాలలకు రంగులు వేసి మూడు వేల కోట్లు దోచేసారని అన్నారు. మద్యం పై వస్తున్న ఆదాయంతో ఈ జగన్ ప్రభుత్వం నడుస్తుందని, అదే నాసిరకం మద్యంతో 30 వేల మందిని పొట్టన పెట్టుకున్న ఈ వైసీపీ సర్కార్ ఆరోగ్యశ్రీకి 25 లక్షల రూపాయలు ఇస్తామని మాయమాటలు చెప్పి నిధులు అంతంత మాత్రమే కేటాయిస్తుందని అన్నారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ను సైతం రద్దుచేసిందని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దుచేసిందని, 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్లో మొండి చేయి చూపిందని, రైతు భరోసా ఇచ్చే లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గించిందని, 0 వడ్డీ పంట రుణాలను ఐదు లక్షల నుండి మూడు లక్షల కుదించిన ప్రభుత్వం, కులవృత్తుల వారిని మరిచిపోయి వారికి పూర్తిగా మొండి చేయి చూపించిందని అంకెల గారడీతో ఎన్నికల్లో లబ్ధి పొందిదామని చూస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని జ్యోతుల నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోర్పు సాయి తేజ, కన్నబాబు, అడపా భరత్, ఏలేటి బాబి, జాస్తి వసంత్, ముత్యాల వీరభద్రరావు, బొండా శ్రీను బాబు, గొల్లవిల్లిఅప్పలరాజు, గల్లా రాము విజయ్, ముత్యాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలలే దేశ సంపద



**- జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని లూథరన్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు ఫిలిప్‌రాజు అధ్యక్షతన విద్యార్థినిలకు బాలల హక్కులు మరియు పరిరక్షణ, బాలలపై జరుగుతున్న వేధింపులు అరికట్టడం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, పాల్గొని మాట్లాడుతూ బాలలే దేశసంపద అని, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై హింస, ఎటువంటి సమస్యలు లేని బాలల స్నేహ పూర్వక సమాజ నిర్మాణానికి అంతా కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రతీ బాలిక, బాలురకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు, అభిప్రాయం తెలియజేసే హక్కు ఉందని, వీటిని కాపాడవలసిన బాధ్యత సమాజంపై ఉందని ఆయన తెలిపారు. బాలలు వేధింపుల నుంచి కాపాడుకోవాలనుకుంటే గట్టిగా అరవాలని, శరీర భాగాలను ఎవరైనా తాకితే, లేదా, ఇతరుల ప్రవర్తన అసౌకర్యంగా ఉంటే మీ తల్లితండ్రులకు లేదా నమ్మకస్థులకు చెప్పాలని, లేదా చైల్డ్‌లైన్ 1098కు, పోలీసు 100కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం పిఓఎన్ఐసి జె.విజయ తెలుపుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సం.లు నిండకుండా, అబ్బాయికి 21 సం.లు నిండకుండా వివాహం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా వాటిని ప్రోత్సహించినా, సహకరించిన రూ.లక్ష జరిమానా, రెండు సం.ల జైలు శిక్ష ఉంటుందని ఆమె హెచ్చరించారు.
బాలలు బడికి వెళ్ళి పాఠాలు, ఆటలు ఆడుకుని ఆనందంగా చిన్నారుల బాల్యం సాగిపోవాలని, ఆమె తెలిపారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా జరిగే అనర్ధాలు అనేకం ఉన్నాయని, చిన్న వయసులోనే పెళ్ళి చేయడం వలన లైంగిక దోపిడికి గురవ్వడం ద్వారా గర్భం దాల్చడం, గర్భస్రావం అవ్వడం, మాతా శిశు మరణాలు సంభవిస్తాయని, పౌష్టికాహార లోపం, రక్తహీనత, వంటి సమస్యలు తలెత్తుతాయని ఆమె సూచించారు. అమ్మాయిలు ప్రేమ పేరుతో మోసపోవద్దని, ప్రేమ పేరుతో అపరిచితులు ఎవరైనా వెంబడించినా, దానికి ఆకర్షితులవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి తహాశీల్దార్‌గా వైవిఎస్ ఆచారి బాధ్యతలు



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్నికల బదిలీలలో భాగంగా దేవరపల్లి మండల తహాశీల్దార్‌గా వైవిఎస్ ఆచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ కృష్ణకుమార్, రెవిన్యూ ఇన్సపెక్టర్ వేంకటేశు, జూనియర్ అసిస్టెంట్ బి.మణికంఠ, వీఆర్ఓలు, సర్వేయర్లు మరియు ఆఫీస్ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

## 10వ తేదీన 2,812 మందికి ఇళ్ళ పట్టాలు

**- ఏర్పాట్లపై కమిషనర్, అధికారులతో సమీక్ష**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది రూరల్ డివిజన్లకు సంబంధించి నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు పథకంలో సుమారు 2,812 మందికి ఈ నెల 10వ తేదీన ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయనున్నట్టు నగరపాక సంస్థ కమిషర్ జె.వెంకటరావు చెప్పారు. ఈ అంశంపై గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జేఎన్‌టీయుకే ఎదురుగా ఉన్న సేలరీడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రాంగణంలో పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. మాజీ మంత్రి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పట్టాలు పంపిణీ చేయనున్నారని చెప్పారు. కార్పొరేషన్ పరిధిలోని 1, 2, 3, 42, 47, 48, 49, 50 డివిజన్ల పరిధిలోని లబ్ధిదారులకు ఈ పంపిణీ జరుగుతుందన్నారు. గురజనాపల్లిలోని స్థలాన్ని వీరికి పంపిణీ చేస్తారన్నారు. పట్టాల పంపిణీ ప్రక్రియకు అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగశాస్త్రులు, ఎంహెచ్‌వో డాక్టర్ పృద్వీచరణ్, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, డిఈలు, ఏఈలు, వీఆర్వోలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లా ఎంపిడిఓల సంఘం అధ్యక్షునిగా అల్లవరం ఎంపిడిఓ కృష్ణ మోహన్



అల్లవరం, మేజర్ న్యూస్ : ఇటీవల ఎన్నికల బదిలీలు కారణంగా కొందరు ఎంపిడిఓలు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు, అదేవిధంగా ఇతర జిల్లాల నుండి ఎంపిడిఓలు ఈ జిల్లాకు వచ్చారు. కోనసీమ జిల్లా ఎంపిడిఓల సంఘం ఇంతవరకు లేనందున గురువారం నూతనంగా ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ లతో జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బి.కృష్ణ మోహన్ (అల్లవరం), ఉపాధ్యక్షులుగా ఎస్.వెంకటేశ్వర రావు (ఆత్రేయ పురం), జె.వెంకటేశ్వరరావు (అమలాపురం), త్రిశూల పాణి (పి.గన్నవరం), టి.ఎస్.ఎస్ మూర్తి (అయినవిల్లి), కార్యదర్శులుగా కె.వాణి (కోత్తపేట), కె.శ్రీదేవి (కాట్రేని కోన), కె.వి.లక్ష్మి (రాయవరం), కె.వి.ఎన్.రావు(ముమ్మిడివరం), కోశాధకారిగా ఎ.శ్రీనివాస్ (రావులపాలెం) లతో జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేశారు.నూతనంగా ఏర్పడ్డ ఎంపిడిఓ ల సంఘం కార్యవర్గం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిలను కలవడం జరిగిందని తెలిపారు.

# రూ.13.42 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**- పాల్గొన్న ఎమ్మెల్యే, కౌడ చైర్‌పర్సన్, కమిషనర్, మాజీ మేయర్**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** రూ.13.42 కోట్ల ఖర్చుతో కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో ప్రతిపాదించిన వివిధ అభివృద్ధి పనులకు సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి గురువారం శ్రీకారం చుట్టారు. ఆయా అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు, మాజీ మేయర్, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితర ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తొలుత రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించిన ఆవుల సుబ్బారావు కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు ను స్థానిక 38వ డివిజన్ గొల్లపేటలో ప్రారంభించారు. అనంతరం 15వ డివిజన్ ఎర్ర రోడ్డులో కమ్యూనిటీహాలుకు టాయ్‌లెట్స్ సదుపాయం, 15వ డివిజన్ ముల్లారమ్మ ఆలయం వద్ద పార్కు అభివృద్ధి పనులను 19వ డివిజన్‌లో గోళీలపేట, ముత్తానగర్‌లలో సీసీ రోడ్లు, కల్వర్ట్ 22,23,వ డివిజన్‌లో దోబీఖానాకు అత్యాధునికవసతులు, అలాగే 20, 22 డివిజన్‌లలో కూడా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాకినాడ సిటీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. స్మార్ట్‌సిటీ కాకినాడను అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దగలిగామన్నారు. ముఖ్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించారని, స్థానికంగా అన్ని డివిజన్లలో మౌళిక వసతులు కల్పించామన్నారు. ఏటిమొగ ప్రాంతం నుంచి నగరంలోకి వచ్చేందుకు ముత్తానగర్ ప్రాంతం నుంచి రెండో అంతర్గత రహదారికి నిర్మాణాన్ని కూడా చేపడుతున్నామన్నారు. ముందెన్నడూలేనంతగా గడచిన నాలుగున్నరేళ్ళలో అభివృద్ధి పనులు పూర్తిచేసి సంతృప్తికరమైన సేవలు అందించగలిగామన్నారు. నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, పలువురు డిఈలు, ఏఈలు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు.

## మాస్టర్ ట్రైనర్లతో ఈఆర్వో సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు గురువారం ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లతో సమావేశమయ్యారు. కార్పొరేషన్ కార్యాలయంలోని ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎన్నికకు ముందురోజు విధుల్లో ఉండే పీవో, ఏపీవోలు ముందు రోజు చేపట్టాల్సిన కార్యకలాపాలు, మాక్‌పోల్ ఎలా నిర్వహించాలి? పోలింగ్ అనంతరం పూరించాల్సిన దరఖాస్తులు, ఇతర అంశాలపై ఇవ్వాల్సిన శిక్షణకు సంబంధించి చర్చించారు. సుమారు ఏడుగురు ట్రైనర్లతో పీవో, ఏపీవోలకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ఎన్నికల ఏఆర్వో గుంటూరు శేఖర్,డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ,ట్రైనర్లు పాల్గొన్నారు.

## అల్లవరం తహాశీల్దారుగా పి.సునీల్ కుమార్



అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం తహాశీల్దారుగా పి.సునీల్ కుమార్ గురువారం నాడు చార్జ తీసుకున్నారు.
చార్జ తీసుకున్న తహాశీల్దారు పి.సునీల్ కుమార్‌ను కార్యా లయ సిబ్బంది, విఆర్‌వో లు మరియు విఆర్‌ఎలు పుష్పగ ుచ్ఛం ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు.

## టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** టెట్, డీఎస్సీ అభ్యర్థులకు ఐటీడీఏ ద్వారా ఉచిత కోచింగ్ ఇవ్వాలని ఆదివాసీ జేఏసీ డిమాండ్ చేసింది. టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఐటీడీఏ ద్వారా ఉచిత కోచింగ్ ఇవ్వాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ శేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ట్రైనింగ్ పొందిన అభ్యర్థుల కొరకు ఏపీ టెట్ మరియు డీఎస్సీ నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగింది. ఏపీ టెట్ డీఎస్సీ కొరకు అప్లై చేసిన ఆదివాసీ అభ్యర్థులకు రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్, భోజన, వసతి సౌకర్యం కల్పించాలని ఐటీడీఏ అధికారులకు శేఖర్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఏపీ టెట్, డీఎస్సీ అభ్యర్థులకు సిలబస్ పేటర్న్ ప్రకటించాలన్నారు.

## విస్తారక్ యోజనలో భాగంగా ద్విచక్రవాహనాల అందజేత



అల్లవరం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విస్తారక్ యోజనలో భాగంగా జిల్లా విస్తారక్ మరియు అసెంబ్లీ విస్తారక్ లకు ద్విచక్ర వాహనాలు అందజేయడం జరిగింది. ఇదే కార్యక్రమంలో పేరూరు నుండి తట్టవర్తి ఈశ్వర్‌కుమార్ తదితరులు పార్టీలో చేరిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోకా వెంకట సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు దూరి రాజేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు కే. ఈశ్వర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నందూరి శ్రీరామ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, అమలాపురం అసెంబ్లీ కన్వీనర్ బి.ఎస్. మూర్తి, అమలాపురం పట్టణ అధ్యక్షులు వెంపరాల భాస్కర శాస్త్రి, అమలాపురం రూరల్ అధ్యక్షుడు గుమ్మల రెడ్డి నాయుడు, అల్లవరం మండల అధ్యక్షుడు సుంకర సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్

**– బడ్జెట్‌పై శాసనమండలిలో బొమ్మి ఇజ్రాయిల్ ప్రసంగం**

**అల్లవరం,మేజర్‌న్యూస్ :** ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి 2024–25 సంవత్సరానికి ప్రవేశపెట్టిన ఓట్–ఆన్–ఎకౌంట్ బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా వుందని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారుఈసందర్భంగా శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేస్తాను అన్న మాటను జగన్‌మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నారని, మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ఇచ్చిన వాగ్దానాలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలకు ప్రాధాన్యత ఇస్తూ గత నాలుగేళ్ళలో ప్రవేశపెట్టిన బడ్జెట్ మాదిరిగానే రాబోయే మూడు నెలల కాలానికి ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చింది. వైద్యం, విద్య, మహిళా సాధికారిత వ్యవసాయం, సామాజిక సంక్షేమాలకు ప్రాధాన్యత ఇచ్చి సమాజంలో అన్ని వర్గాల పట్ల ప్రభుత్వ బాధ్యతను ఈ బడ్జెట్లో ప్రతిబింబించారు. ప్రత్యక్షం గానూ, పరోక్షంగానూ 4.31 లక్షల కోట్ల రూపాయలు అర్హులైన పేదలందరికి అందించి వారు పేదరికం వూబి నుంచి బయటపడేందుకు దోహదం చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. మహిళలకు రాజకీయ రంగంలో ఇచ్చిన ప్రాధాన్యత, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సమస్యల పరిష్కారం కోసం, వారి అభివృద్ధి కోసం వై.ఎస్. జగన్ చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు.

ఈ సందర్భంగా ప్రతిపక్షాల తీరుపై బొమ్మి ఇజ్రాయిల్ ఘాటుగా స్పందించారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన గొప్ప మార్పులు పచ్చమీడియాకు కళ్ళకు కనిపించడం లేదు కానీ ప్రపంచం మొత్తం గుర్తించిందన్నారు. ప్రజల మేలు కోసం ఎంత గొప్ప పని చేసినా విమర్శించడమే పనిగా పెట్టుకున్న తెలుగుదేశం జగన్ అందించిన సంక్షేమంపై ఎంత విష ప్రచారం చేసినా ప్రజలు ఎవరూ నమ్మటం లేదన్నారు. కాళ్ళు, చేతులు లేని విభిన్న ప్రతిభావంతుడు, ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ నిక్ ఫుజిసిక్ మన రాష్ట్రానికి వచ్చి విద్యారంగంలో దేశానికి ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ అని చేసిన ప్రశంస సభ దృష్టికి తీసుకు వస్తున్నాను, ఇంగ్లీష్ మీడియం, అమ్మ ఒడి వంటి మంచి నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తనకు స్ఫూర్తి అని నిక్ ఫుజిసిక్ అన్నారు అని గుర్తు చేశారు. చంద్రబాబు ముఖ మంత్రిగా వున్నప్పుడు తెలుగుదేశం కార్యకర్తలు జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను కాల్చుకు తిన్నారని, ప్రతి పనికి రేటుకట్టి పిండుకు న్నారని, వైస్సార్సీపీ పాలనలో కార్యకర్తలకు ఇలాంటి అవకాశం లేకుండా, పార్టీకి ప్రజల్లో విశ్వసనీయత పెరిగేలా ముఖమంత్రి వై.ఎస్. జగన్ తీసుకున్న చర్యలు జగద్విదితం అన్నారు.విద్యారంగంలో మాదిరిగానే వైద్యరంగంలో కూడా విప్లవాత్మక ఫలితాలు మన రాష్ట్రంలో కనిపిస్తున్నాయి.



వైఎస్సాఆర్ విలేజ్ హెల్త్ అండ్ వెల్ఫేర్ సెంటర్లను ఈ వారంలోనే కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించిన ప్రపంచ బ్యాంకు బృందం రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎంతో ప్రశంసించింది. ఫ్యామిలీ డాక్టర్ సేవలు, జగన్ అన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు క్షేత్రస్థా యిలో వైద్యసేవలు అందుతున్నాయన్నారు.అబద్ధాలకూ, బుకాయిం పులకూ, వంచనకూ బ్రాండ్ అంబాసిడర్ లాంటి చంద్రబాబు నాయుడు సుదీర్ఘకాలం అధికారంలో వున్నా విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి చేసిన కృషి గుండుసున్నా అన్నారు. 2014 నుంచి నాలుగేళ్ళపాటు కేంద్రంతో అధికారాన్ని పంచుకుని కూడా ఒక ప్రభుత్వ వైద్య కళాశాలను చంద్రబాబు ఏర్పాటు చేయలేకపోవడమే గాక కనీసం ప్రయత్నం కూడా చేయలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ప్రైవేట్ వైద్య కళాశాలలను ప్రోత్సహించారు. "ప్రభత్వ రంగంలో కళాశాల ఏర్పాటు చేయాలంటే రూ.350 కోట్లు కావాలి. ఏటా రూ.30 కోట్లు ఖర్చు చేయాలి. అందుకే మేం ప్రైవేట్ వైద్య కళాశాలల ఏర్పాటును ప్రోత్సహిస్తాం" అని చంద్రబాబు ప్రభుత్వంలోని ఆరోగ్య మంత్రి కామినేని శ్రీనివాస్ సాక్షాత్తు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ ఒక్క ఉదాహరణ చాలు– మన వైఎస్సార్సీపీ ప్రభుత్వమూ, మన ముఖ్యమంత్రి ఎంతటి దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటున్నారో అర్థం కాగలదు అన్నారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పరిపాలనలో దళితుల ఆత్మగౌరవానికి పెద్దపీట వేశారు. ఏదో సినిమాలో అన్నట్లు విజయవాడలో కొండ పైన అమ్మవారు, కొండకింద కమ్మవారు కాదు. ఇప్పుడు కొండ కింద 206 అడుగుల ఎత్తులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వున్నాడు. పెత్తందార్ల గుండెల్లో గునపం దిగింది. ముఖ్యమంత్రి జగన్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభలో అన్నట్లు స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అంటే అమెరికా గుర్తు వచ్చినట్లు ఇకపై స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే విజయవాడ గుర్తొస్తుంది. వైఎస్ జగన్ ఈ విగ్రహ నిర్మాణాన్ని రికార్డు స్థాయిలో పూర్తి చేసి విజయవాడను సామాజిక చైతన్యవాడగా మార్చారు. దళితులందరితో పాటు అణగారిన ప్రజలను ఒక్కతాటిపై నడిపించేందుకు సామాజిక న్యాయ మహా శిల్పంగా డా. అంబేద్కర్ మహా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్ తమ కోసం వున్నాడని, తమ బాధలు వింటాడని, పరిష్కరిస్తాడని రాష్ట్రంలో ప్రజలు నమ్ముతున్నారు. ప్రజల ఆశలకు, వారి ఆకాంక్షలకు అద్దం పట్టేలా వున్న ప్రజా బడ్జెట్‌కు మద్దతు పలుకుతున్నారు అని బొమ్మి ఇజ్రాయిల్ తెలిపారు.

## కాకినాడలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**– కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై వికసిత్‌భారత్ సంకల్పయాత్ర పేరుతో గురువారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక దుమ్ములపేట, గైగోలుపాడు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరిగింది. నగరపాలకసంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. వీటిని అవగాహన చేసుకుని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వికసిత్‌భారత్ కేలండర్‌ను కార్యదర్శి ఏసుబాబు, బీజేపీ నాయకులు ఆవిష్కరించారు. అభివృద్ధికి పునరంకితమవుతామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ కేంద్ర పథకాలపై ప్రజలకు చైతన్యం కలిగించేందుకు మొబైల్ వాహనం నుంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నాయన్నారు. ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల వీటిని ఉపయోగించుకోలేకపోతున్నా రన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, గట్టి సత్యనారాయణ, వేటుకూరి సూర్యనారాయణరాజు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తాను చేసిన అప్పలకి జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నోటికి వచ్చిన మాటలతో వాగ్దానాలు చేసి, అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను తుంగలోకి తొక్కి ప్రజావ్యతిరేక పాలన చేస్తున్న జగన్..తాను చేసిన అప్పులకు జమాపద్దులు ప్రజలకి తెలియచెప్పాలని జనసేన కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ డిమాండ్ చేసారు. గురువారం జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో సాంబమూర్తి నగర్ రామాలయం ప్రాంతంలో 13వ వార్డు అధ్యక్షులు పాలిక శివ ఆధ్వర్యంలో చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వాన్ని తరిమి వెయ్యడానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ నోటికి వచ్చిన మాటలతో వాగ్దానాలు చేసి అధికారం చేపట్టిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరా అధికారంలో చేసిన వచ్చాకా వాగ్దానాలను తుంగలోకి తొక్కి ప్రజా వ్యతిరేక పాలన చేసి ఆఖరికి చెత్తమీద కూడా పన్నులు వేసి ప్రజలను పీడించుకు తిని నిన్న అస్సెంబ్లీలో చంద్రబాబు నాయుడు గారు చెపుతున్న పథకాలకు ఎక్కడినుండీ డబ్బులు తెస్తారని అడగడం చూస్తుంటే ఈ కాబోయే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన మాటల్లోనే తన ఓటమిని ఒప్పేసుకున్నాడని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ముందు తను చేసిన అప్పులకి జమాపద్దులు ప్రజలకి చెప్పాలని డిమాండ్ చేసారు. ఇచ్చిన పథకాలకు అయ్యే వ్యయం కొండంత ఉంటే తెచ్చిన అప్పు అనకొండాలాగ ఉందనీ మరి అదంతా దేనికి ఖర్చు అయిపోయిందో చెప్పాలిసిన బాధ్యత జగమోహన్ రెడ్డిదే అని నొక్కి వక్కాణించారు. ప్రజలందరూ ఈ వై.సి.పి ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి మేము అని అంటూ నినాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, కరీముల్ల, దవులూరి శ్రీనివాస్, చొల్లంగి శ్రీను, శ్రీహరి, చొల్లంగి మహేష్, అర్జున్, కట్ట సత్యనారాయణ, శంకర్ నదం, కాజా, కుదుపూడి మణికంఠ మరియు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 21,448 టన్నులు ధాన్యం కొనుగోలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో ఈ సంవత్సరం రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎంపిక చేసిన 45 కొనుగోలు కేంద్రాలు ద్వారా 21,448 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే గురువారం తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని 11 మండలాలు పరిధిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని అన్ని మండలాలలో ఎంపిక చేసిన రైతు భరోసా కేంద్రాలలో 21,448 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రూ 46.82 కోట్లు ఖర్చుతో 4,443 మంది రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే ఇప్పటివరకు రూ.25.51 కోట్లు ధాన్యం అమ్మిన రైతులకు చెల్లించడం జరిగిందని, ఇంకా రూ.21.31 కోట్లు చెల్లించవలసి ఉందని ఆయన తెలిపారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ : జాతీయనులిపురుగుల దినోత్సవంలో భాగంగా ఈ నెల 9వ తేదీన జరుగుతున్న కార్యక్రమంలో అన్నీ స్కూల్ పిల్లలకు 1–18 సంవత్సరాలు నిండిన వారందరికి ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు మింగించడం జరుగుతుందని అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.ప్రకాశం గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు 64వేలు రంపచోడవరం డివిజన్ పరిధిలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు అన్నింటికీ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ మాత్రలు ఆశా ఆరోగ్య కార్యకర్తలు ద్వారా పంపిణీ చేసామని, స్కూల్ హెచ్ఎం పర్యవేక్షణలో ఎఎన్ఎం, ఆశా ఆరోగ్య కార్యకర్తలు ద్వారా మధ్యాహ్నం భోజనం తర్వాత మింగించడం జరుగుతుందని తెలియజేసారు. కాబట్టి ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని, పిల్లలందరూ మాత్రలు మింగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పార్టీ విజయమే లక్ష్యంగా పని చేద్దాం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్‌సీపి విజయమే లక్ష్యంగా మండలంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పీకే రావు అన్నారు. గంగలకుర్రు అగ్రహారంలో మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల శేఖర్ స్వగృహం నందు విత్తనాల శేఖర్ అధ్యక్షతన పార్టీ నాయకులు కార్యకర్తల అత్యవసర సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసేలా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. పార్టీ మండలశాఖ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ మిథున్ రెడ్డితో మరో వారం రోజుల్లో సమావేశం జరుగుతుందన్నారు. అనంతరం నూతనముగా పార్టీ మండలశాఖ అధ్యక్షుడిగా నియమితులైన శేఖర్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఉబయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ అధ్యక్షులు పేరి శ్రీను, ఎంపీటీసీ ల సమైఖ్య అధ్యక్షులు ముత్తా బత్తుల ప్రశాంత్, జెసిఎస్ కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, మండల రైతు భరోసా చైర్మన్ ఎమ్.ఎమ్. శెట్టి, కొర్లపాటి కోటబాబు, జి.అగ్రహారం సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, నాగవరపు నాగరాజు, కుదుపూడి సత్తిబాబు, మైలే ఆనంద రావు, మట్టా వెంకటేశ్వరావు, ఉందుర్తి నాగబాబు, ఎంపీటీసీలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్ష పాతి ఎటపాక ఎస్సై



**– తప్పు చేస్తే సాహించేది లేదు – మండలంలో క్రైం జీరో శాతం**

**ఎటపాక, మేజర్ న్యూస్ :** గ్రామాల యువత, ప్రజలు చెడు అలవాట్లకు బానిస కాకుండా కౌన్సిలింగ్ ఇప్పిస్తూ, గ్రామాలలో ప్రజల పట్ల నిత్యం శాంతిభద్రతలే రక్షణగా, మండల ప్రజలతో ఒక ఫ్రెండ్లీ పోలీస్ లాగా వుంటూ, ప్రజల యొక్క సమస్యలను తీరుస్తూ, సేవ చేస్తూన్న పోలీస్ అధికారి ఎస్సై పార్థసారధి. పేద ప్రజల పక్ష పాతి, నేరస్తులకు సింహ స్వప్నం. ఈయన వచ్చేకే క్రైం రేటు తగ్గిందని, ఇలాంటి ఎస్సై మండలానికి రావడం అదృష్టం అని, పేద ప్రజల గుండెల్లో దేవుడు ఎస్సై పార్థసారధి అంటూ పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఉత్తమ పౌర సేవలు, ఫ్రెండ్లీ పోలీసింగ్, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళా భద్రత లాంటివి, ఇంకా ఎన్నో చేస్తూన్న అధికారి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో ఎస్సై గా పని చేస్తున్న పార్థసారధి. పేద ప్రజలు న్యాయం కోసం ఈయన దగ్గరకు వస్తే చాలు పూర్తి స్థాయిలో న్యాయం జరిగినట్టే. ఎన్నో పెద్ద పెద్ద, అంతుచిక్కని నేరాలను సులువుగా చేధించిన వ్యక్తి పార్థసారధి. మంచి పోలీస్ అధికారిగా పేరు ప్రతిష్టలు సంపాదిస్తూ పై అధికారుల మన్నలను పొందుతూ, అక్రమార్కులకు సింహం స్వప్నం లాగా ఉంటూ, ముఖ్యంగా గిరిజన, దళిత, పేదలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తున్న అధికారి ఎటపాక ఎస్సై పార్థసారధి అని పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# ఈవీఎంలు, వివిప్యాడ్లపై అవగాహన కల్పించాలి

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు, వివి ప్యాడ్లపై అవగాహన కల్పించడం కోసం శిక్షణలో పూర్తిస్థాయిలో నేర్చుకుని పోలింగ్ ఆఫీసర్ లకు, ఎపీఓలకు నియోజకవర్గం స్థాయి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వాలని జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాలులో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ల నుండి అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు ఈవీఎంలు, వివి ప్యాడ్‌లపై అవగాహన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సరళిపై 66 పేజీలతో ఒక హ్యాండ్ బుక్ రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలు జరుగు రోజు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గంలో 399 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఎన్నికల అబ్జర్వర్లను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సెక్టర్ అధికారులకు ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ సరళిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాక్ పోల్ గురించి కలెక్టర్ వివరించారు. ఎన్నికలకు ముందురోజు మెటీరియల్ సంబంధిత ప్రీసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సిబ్బందికి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 6, 7 పోలింగ్ స్టేషన్లకు ఒక సెక్టార్ అధికారిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు నియమించిన మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికలు జరిగే రోజున ఎప్పటికప్పుడు పోలింగ్ ఏ విధంగా జరుగుతున్నది, ఎంత శాతం జరిగింది అధికారులకు తెలియజేయాలని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు వి.వి.రమణ, చెల్లయ్య, సువర్ణ, పాణి, పి.ఎస్.కుమార్, డిప్యూటీ తాహసిల్దార్లు యన్.వి.వి. సత్యానారాయణ, సుబ్బారావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం.విగ్నేష్, సీనియర్ అసిస్టెంట్లు డి.ఇందిరా బాయి, టి.లక్ష్మణ్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# మోడీ విధానాలు దేశప్రజానికానికి ప్రమాదం




**– రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు, కార్మిక సంఘాల విమర్శ**

**– ఫిబ్రవరి 16 దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు పిలుపు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, రైతుకూలీ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన జరిగే గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కచేరిపేట నందు గల సిఐటియు కార్యాలయంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు రాజబాబు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి రాజబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, సిపిఎం జిల్లా కన్వీనర్ మోర్తా రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎస్ శ్రీనివాస్, ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలు రైతుల పాలిట ఉరితాడులుగా మారి 5ఏళ్లలో 3 లక్షలమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, మోడీ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లు పరిశ్రమల్లో సంపద సృష్టించే కార్మికులను ఏ హక్కులులేని బానిసలుగా మార్చాయని, కేంద్ర, రాష్ట్ర సంస్థలలో 23లక్షల పోస్టులు ఖాళీ ఉండికూడా దేశంలో యువత ఉద్యోగాలులేక నిరుద్యోగ భారత్ వెలిగిపోతుందని విమర్శించారు. 90 శాతం వ్యవసాయ భూముల్లో కౌలు రైతులు అర్థ బానిసలుగా పనిచేస్తున్నారని, ప్రభుత్వాలు ప్రకటించే రైతు పథకాలు ఏవి కూడా కౌలు రైతులకు చేరటం లేదని విమర్శించారు. మోడీ తీసుకొచ్చిన జీఎస్టీ వల్ల ప్రతిరోజు ధరలు పెరుగుతున్నాయని, నిత్యవసరాలు సామాన్యులకు అందుబాటులో లేని కారణంగా పౌష్టికాహారం లోపంచి ఆకలి చావులు పెరిగాయని, ఎన్నడూ లేనంతగా భారతదేశంలో పేదరికం పెరిగిందని, వీటిని పరిష్కరించలేక మోడీ రాముడి వెనుకాల దాక్కొంటూ, భావోద్వేగాలను ముందుకు తెస్తున్నారని తెలిపారు. కాకినాడ ప్రజలు, రైతులు, పరిశ్రమల్లోని కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఫిబ్రవరి 16 స్వచ్చంగా బంద్ లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. తక్షణం రైతు పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించి, 4 కోడ్‌లు రద్దు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు పంట నష్టం, ఇన్సూరెన్స్ కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని, అందుకు బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రమణమ్మ, నగర కార్యదర్శి జ్యోతి, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగాల ఈశ్వరరావు, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు కళ్ళ నాగేశ్వరరావు, సత్యన్నారాయణ, ఏఐఎఫ్టియు ఉభయగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జుత్తుగ శ్రీను, ఏఐఎఫ్టియు నాయకులు మడికి సత్యం, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థలాల రిజిస్ట్రేషన్‌లు వేగవంతం చేయండి

**– కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నవరత్నాలు–పేదలందరికి ఇళ్ళు పథకంలో ఇచ్చిన ఇళ్ళ స్థల పట్టాలకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఆదేశించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావుతో కలిసి ప్రత్యేకాధికారులతో గురువారం సాయంత్రం సమావేశమయ్యారు. ఆయా సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ఆయా ప్రాంతాల ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలని, ఎక్కడైనా సాంకేతికపరమైన సమస్యలు, ఇతర ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను అవాంతరాలు లేకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శ్రీనివాస్, తహసీల్దార్ దొర, ఏసీపీ నాగశాస్త్రులు, మేనేజర్‌కర్రిసత్యనారాయణ,ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## రేపటి నుండి మాఘ హోమాలు – డా॥ ఫణి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** వేదవిజ్ఞాన ప్రతిష్టానమ్ ఆధ్వర్యంలో మాఘమాస సందర్భంగా శ్రీవిద్యాపీఠం వ్యవస్థాపకులు డా.చెఱుకుపల్లి లక్ష్మీనృశింహశర్మ దివ్యాశీస్సులతో రేపు (10వ తేదీ) నుండి తొమ్మిది రోజులపాటు స్థానిక రామారావుపేట యూనియన్ బ్యాంక్ ప్రక్కనున్న ప్రతిష్టాన కార్యాలయం ప్రాంగణంలో శ్యామలాదేవి (మాతంగి) నవరాత్రులు సందర్భంగా ప్రత్యేక హోమాలను నిర్వహిస్తున్నట్లు ప్రతిష్టాన కార్యదర్శి, ప్రముఖ జ్యోతిష్య పండితులు డా॥ పుసులూరి ఫణిశర్మ తెలిపారు. ఈ నెల 18 వరకు నిర్వహించనున్న ఈ విశేష పూజా హోమాది కార్యక్రమాలలో భక్తులు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ఆరోగ్యంతో పాటు గృహసంబంధ సమస్యల పరిష్కారానికి ఈ హోమాది కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని సద్వినియోగం చేసుకోవల్సిందిగా విజ్ఞప్తి చేసారు. ఇతర వివరాలకు ఫణిశర్మ 9440490999, రాజేష్ 9949053889 లలో సంప్రదించవల్సిందిగా కోరారు.